## చివరగా, మీ బిడ్డ[6,8,9]



పెద్దల పర్యవేక్షణలో ఈత కొట్టడం లేదా వాటర్ స్పోర్ట్స్ ఆడుకునేలా చూడండి



సరైన సమయానికి నిద్రపోయి లేచేలా చూడండి



స్నానానికి బదులుగా షవర్ తీసుకునేలా చూసుకోండి.



సకాలంలో మరియు నిర్దేశించిన విధంగా మందులు తీసుకునేలా చూడండి



### మూర్ఛలని సరైన చికిత్సతో నియంత్రించవచ్చు.[10]

మూర్ఛతో బాధపడుతున్న వ్యక్తులలో 70% మంది వరకు మూర్ఛ నిరోధక మందులను సముచితంగా ఉపయోగించడం ద్వారా మూర్ఛ రహితంగా మారవచ్చు.[10]


Reference

1. Olusanya BO, Wright SM, Nair MKC, Boo NY, Halpern R, Kuper H, et al. Global Burden of Childhood Epilepsy, Intellectual Disability, and Sensory Impairments. Pediatrics. 2020 Jul;146(1):e20192623.
2. Srivastava K, Agarwal E, Rajadhyaksha S et.al. Significant treatment gap and co-morbidities identified in an epidemiological survey of pediatric epilepsy in rural suburbs of India. Seizure. 2021 Oct;91:417-424.
3. Epilepsy in Children. Available at: https://medlineplus.gov/ency/article/007681.htm. Accessed on Jan 12, 2023.
4. Febrile seizures. Available at: https://www.nhs.uk/conditions/febrile-seizures/. Accessed on Jan 12, 2023.
5. Epilepsy in children. Available at: https://www.hopkinsmedicine.org/neurology_neurosurgery/centers_clinics/epilepsy/epilepsy-in-children.html. Accessed on Jan 12, 2023.
6. How to make a seizure safety plan [Internet]. Available at: https://www.childrenscolorado.org/doctors-and-departments/departments/neuroscience-institute/resources-for-families/seizure-safety/. Accessed on Feb 10, 2023.
7. Seizures. Available at: https://kidshealth.org/en/parents/seizure.html. Accessed on Jan 12, 2023.
8. Schachter SC. https://www.epilepsy.com/what-is-epilepsy/seizure-triggers#What-are-some-commonly-reported-triggers? Accessed on Oct 20, 2022.
9. Advice for patients who have epilepsy and/or seizures. Available at- https://www.stgeorges.nhs.uk/wp-content/uploads/2015/06/AMC_SAE_01.pdf. Accessed on Oct 20, 2022.
10. Epilepsy. Available at: https://www.who.int/news-room/fact-sheets/detail/epilepsy. Accessed Oct 20, 2022.


MAT-IN-2301339-V1.0-06/2023


sanofi **Sanofi India Limited**
Sanofi House CTS No. 117-B, L&T Business Park, Saki Vihar Road, Powai, Mumbai - 400072, India.


పిల్లలు

sanofi

# పిల్లలలో మూర్ఛ



ప్రపంచవ్యాప్తంగా,
291 మిలియన్ల కంటే ఎక్కువ
మంది పిల్లలు మూర్ఛతో బాధపడుతున్నారు.[1]



భారతదేశంలో ప్రతి 1000
మందిలో 3 పిల్లలు మూర్ఛ
వ్యాధితో బాధపడుతున్నారు.[2]

## కొన్ని రకాల మూర్ఛలు పిల్లలలో మాత్రమే సంభవిస్తాయి, అటువంటి సందర్భంలో[3,4]

- మీ బిడ్డ గందరగోళానికి గురికావచ్చు, మరచిపోవచ్చు, వారి చురుకుదనాన్ని కోల్పోవచ్చు
- మీ బిడ్డ జ్వరం వచ్చిన సమయంలో, తరచుగా ఇన్ఫెక్షన్ ద్వారా మూర్ఛకి గురి కావచ్చు. ఈ సమయంలో, ఈ క్రింది లక్షణాలు సంభవించవచ్చు:

శరీరం బిగుసుకుపోవడం
స్పృహ కోల్పోవడం
చేతులు మరియు కాళ్ళు పట్టేయడం
మూత్రవిసర్జన చేయవచ్చు లేదా తమకి తాముగా మూత్రానికి వెళ్లవచ్చు

## పిల్లల్లో మీరు ఈ క్రింది లక్షణాలను కూడా గమనించవచ్చు[5]

- తదేకంగా చూస్తూ ఉండటం
- వేగంగా కళ్ళు రెప్పలు కొట్టడం
- చేతులు లేదా కాళ్ళల్లో కుదుపు
- లయబద్ధంగా తల ఊపుతూ ఉండటం
- అకస్మాత్తుగా క్రింద పడిపోవడం
- శ్వాస సమస్యలు
- అయోమయంగా చూస్తూ ఉండటం
- ప్రేగు నియంత్రణ కోల్పోవడం
- కొద్దిసేపు శబ్దాలకు స్పందించకపోవడం

మూర్ఛ ముగిసిన తర్వాత, మీ బిడ్డకి నిద్రమత్తుగా ఉండవచ్చు లేదా గందరగోళంగా అనిపించవచ్చు.[5]

## మీ బిడ్డకు మూర్ఛ వచ్చినప్పుడు మీరు ఏమి చేయాలి?[6]

మీ బిడ్డ పూర్తిగా స్పృహలోకి వచ్చే వరకు వారితోనే ఉండండి

మీరు మూర్ఛని ఆపలేరు కాబట్టి ప్రశాంతంగా ఉండండి

మూర్ఛ సమయంలో సంభవించే కదలికలని ఆపడానికి ప్రయత్నించకండి

## మీ బిడ్డలో మూర్ఛని ప్రేరేపించేది ఏమిటో అర్థం చేసుకుని వాటిని నివారించడానికి ప్రయత్నించండి[3,7,8]



మెరిసే ప్రకాశవంతమైన లైట్లు



నిద్ర లేమి



పోషకాహార లోపాలు లేదా డీహైడ్రేషన్



ఆకలి



అనారోగ్యం (జ్వరంతో/లేకుండా)



మందులు సరిగ్గా తీసుకోకపోవడం

## మీ బిడ్డకు మూర్ఛ వచ్చిన్నప్పుడు ఈ క్రింది వాటిని గమనించండి[6,8]



- మూర్ఛ ఎప్పుడు సంభవించింది?
- మూర్ఛకు ముందు ఏమి జరిగింది (ఏవైనా ట్రిగ్గర్లు)?
- మూర్ఛ సమయంలో మరియు తరువాత ఏమి జరిగింది?
- మూర్ఛ ఎంత సమయం పాటు కొనసాగింది?

అదనంగా, మూర్ఛ సమయంలో వీడియో రికార్డ్ చేయండి, దాని ద్వారా మీ పిల్లల వైద్యుడు దానిని సమీక్షించవచ్చు